క్లుప్తంగా

మొక్కలను కాపాడుకోవాలి



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని పాత ముగ్దుంపురం అభయ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో సోమవారం వనప్రేమికుడు నల్గొండ సమ్మయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ సుంకరి లావణ్య హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మొక్కలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రవి, ఉపసర్పంచ్ మేకల సదానందం, శ్రీదేవి రమేష్‌గౌడ్, భిక్షపతి, కొయ్యల భాస్కర్, రాజు, స్వామి పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



ఖానాపురం : మండలంలోని చిలుకమ్మనగర్ గ్రామానికి చెందిన పలు పార్టీల్లోని యువకులు సోమవారం బీజేపీ నాయకుడు రాణాప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో సోమవారం చేరారు. గ్రామానికి చెందిన 25మంది యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.కార్యక్రమంలో నాయకులు రాజుయాదవ్, ముఖేష్, అశోక్, మనోజ్, అనిల్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



నగేష్, ఎస్సై

నల్లబెల్లి : నల్లబెల్లి ఎస్సైగా నైనాల నగేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని ఎస్సై నగేష్ తెలిపారు. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి న్యాయం చేస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు ఏఎస్సై రాజేశ్వరి, వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

నెక్కొండ ఎస్సైగా జానీపాషా




సీఐ హథీరామ్‌కు పూలబొకే అందిస్తున్న ఎస్సై జానీపాషా

నెక్కొండ : నెక్కొండ ఎస్సైగా షేక్ జానీపాషా సోమవారం బాధ్యతలు చేపట్టారు. జనగామ జిల్లా నర్మెట్ట ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న జానీపాషా బదిలీలో భాగంగా నెక్కొండకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన సీమాఫర్హీన్ సీపీ కార్యాలయం వీఆర్‌కు బదిలీ అయ్యారు. అనంతరం నెక్కొండ సీఐ హథీరాం నాయక్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

పరామర్శ

నర్సంపేట : నర్సంపేటకు చెందిన మహదేవుని జగదీష్ తండ్రి భద్రయ్య సోమవారం మృతి చెందాడు. కాగా భద్రయ్య మృతదేహంపై బీజేపీ నియోజకవర్గ నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుల్లూరి శ్రీనివాస్, క్రాంతిరెడ్డి, పి.కిరణ్, శ్రీనివాస్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని అన్నారం షరీఫ్‌లో సోమవారం విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. లకావత్ భోజ్యాకు చెందిన పాడి గేదె మేత మేస్తు విద్యుత్ షాక్ తగలడంతో మృతి చెందిందని తెలిపాడు. రూ.50వేల విలువ గల గేదె మృతి చెందిందని భోజ్యా విలపించారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరాడు.

ఏఓకు సన్మానం



చెన్నారావుపేట : నూతనంగా ఎన్నికైన ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్, సీడ్స్ కమిటీ బాధ్యులు సోమవారం మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్రి యాదగిరి, ఉపాధ్యక్షుడు లింగాల సంతోష్, కార్యదర్శి సురేష్, గౌరవ అధ్యక్షుడు బుడిగె దశరథం, సలహాదారులు రాకం దేవేందర్, రామకృష్ణ, కమల్‌గౌడ్, క్రాంతి కుమార్‌గౌడ్ ఉన్నారు.

గీసుకొండ: క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సౌజన్య



సంగెం: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ కళావతి తదితరులు



నెక్కొండ: విద్యోదయ గురుకుల పాఠశాలలో..



సంగెంలో..



క్రీడలతో మానసికోల్లాసం

సంగెం : క్రీడలతో యువతలో శారీరక ధారుడ్యంతో పాటుగా మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో గుండేటి బాబు, కావటి వెంకటయ్య, సారంగపాణి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎంఈఓ విజయ్‌కుమార్, ఎస్సై భరత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలి

నల్లబెల్లి : సీఎం కప్ క్రీడోత్సవాల్లో మండల, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపర్చి క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హైస్కూల్‌లో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలను ఎంపీపీ ఊడుగుల సునితతో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకుని సోమవారం ఆమె క్రీడలను ప్రారంభించారు. ఎంపీడీఓ విజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నానబోయిన రాజారాం, నాయకులు కొత్తపల్లి కోటిలింగాచారి, నానబోయిన రాజారాం, గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, పీడీలు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

ఖానాపురం : క్రీడల్లో రాణించే ప్రతీ ఒక్కరికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, నర్సంపేట రూరల్ సీఐ సూర్యప్రసాద్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్ ఆవరణలో సీఎం కప్–2023 క్రీడలను సోమవారం ప్రారంభించారు. జెడ్పీటీసీ బత్తిని స్వప్న, ఎంపీడీఓ సుమణవాణి, మార్కెట్ కమిటీ



నెక్కొండ: మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్‌నాయక్

మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై తిరుపతి, సర్పంచ్ గొర్రె కవితారవి, వైస్‌ఎంపీపీ రామసహాయం ఉమారాణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, పీడీలు పాల్గొన్నారు.

సీఎం కప్–2023 క్రీడలు ప్రారంభం

దుగ్గొండి : మండలస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు మండలంలోని గిర్నిబావి మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయంలో సోమవారం ఎంపీపీ కాట్ల కోమల ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఎంపీఓ శ్రీధర్, ఎంఈఓ సత్యనారాయణ, కాట్ల భద్రయ్య, సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు ఆర్.రాంరెడ్డి, కక్కెర్ల మల్లికార్జున్, యాదగిరి, ఎంపీఎం రాజుకుమార్, ప్రిన్సిపాల్ దేవేందర్, పీఈటీలు, వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

వరంగల్(పర్వతగిరి) : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎంపీపీ లూనావత్ కమల అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న సీఎం కప్–2023 క్రీడోత్సవాలను సోమవారం ఎంపీపీ ప్రారంభించారు. క్రీడాకారులకు పర్వతగిరి ఎస్సై దేవేందర్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. తహసీల్దార్ కోమి, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి, హెచ్ఎం గణేష్‌కుమార్, ఏపీఓ సుశీల్‌కుమార్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సర్వర్, సర్పంచ్ మాలతి, ఎంపీటీసీలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



నల్లబెల్లి: మండల స్థాయి క్రీడలను ప్రారంభిస్తున్న జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న తదితరులు

ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు

గీసుకొండ : మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో సీఎం కప్–2023 క్రీడలను ఎంపీపీ భీమగాని సౌజన్య ప్రారంభించారు. తహసీల్దార్ విశ్వనారాయణ, ఎంపీడీఓ వీరేశం, సీఐ సట్ల రాజు, ఎస్సై సందీప్, ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, సర్పంచ్ దౌడ్ బాబు, ఎంపీటీసీ కోమల, హెచ్ఎం జ్యోస్నా ప్రభ, నోడల్ ఆఫీసర్ ఎండీ రజాక్, రహీమ్, రామ్మూర్తి, పీఈటీలు రఘువీర్, రాజన్న, ముఖర్జీ, ఆర్ఐ సాంబయ్య, పాల్గొన్నారు.

అట్టహాసంగా సీఎం కేసీఆర్ కప్–2023 క్రీడలు

రాయపర్తి : మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడలను ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, ఎస్సై బండారి రాజు, ఇన్‌చార్జ్ ఎంఈఓ గారె కృష్ణమూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీఓ రామ్మోహన్, ఏపీఎం అశోక్‌గౌడ్, సర్పంచ్, ఎంపీటీసీలు,, పీఈటీలు, సీసీలు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నెక్కొండ : నేటి యువత క్రీడల్లో రాణించాలని ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యోదయ గురుకుల పాఠశాలలో క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో సీఐ హథీరాం నాయక్, క్రీడల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్, సభ్యులు డీఎస్.వెంకన్న, రత్నమాల, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని చాటాలి

చెన్నారావుపేట : క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని తహసీల్దార్ బన్సీలాల్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్‌లో సోమవారం సీఎం కప్–2023 క్రీడలను తహసీల్దార్, ఎంపీడీఓ భారతి ప్రారంభించారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించినట్లు తెలిపారు. క్రీడాకారులు స్నేహపూర్వకంగా ఆటలలో పాల్గొనాలని అన్నారు. సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ, ఎంపీఓ, ఏఎస్సై, వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, రవీందర్, మహేందర్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ఖానాపురం: సీఎం కప్–2023 క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు



పర్వతగిరిలో..



రాయపర్తిలో..



దుగ్గొండి: క్రీడాకారులతో అధికారులు, బాధ్యులు



చెన్నారావుపేటలో..



రాయపర్తిలో..



చెన్నారావుపేట: ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు



ఖానాపురం: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ సూర్యప్రసాద్

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

వరంగల్ (పర్వతగిరి) : బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజాప్రతినిధులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ అభివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సింగ్‌లాల్, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, వైఎస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సర్వర్, పీఏసీఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్‌గౌడ్, జితేందర్‌రెడ్డి, యుగేందర్‌రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరూరి రమేష్

సబ్ సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభం



మాట్లాడుతున్న సర్పంచ్ రమేష్

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఏఎన్ఎం సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులను సర్పంచ్ సిద్దన రమేష్, డాక్టర్ సరోజ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్‌హెచ్ఎం నిధులు రూ.20లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. దీంతో పనులు ప్రారంభించామని, 4నెలలో పనులు పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈ రత్నాకర్‌రావు, ఎంపీటీసీ సునీత, మురహరి రవి, సిద్దన మల్లేషం, బండి బాలరాజు, లింగస్వామి, రాములు, బండి హరీష్, స్వరూప, వంశీ, కృష్ణ, దామోదర్, అశోక్, ఆశ వర్కర్లు ఉన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు

శాయంపేట : మద్యం సేవించి వాహనాలు నడపొద్దని వాహనదారులకు సీఐ శ్రీనివాస్‌రావు స్పష్టం చేశారు. మండలంలోని మాందారిపేట స్టేజీ వద్ద సోమవారం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. పలువురు వాహనదారులను బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షించారు. అనంతరం సీఐ మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని చెప్పారు. అమాయకులు సైతం ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ క్రమంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తున్న సీఐ శ్రీనివాస్ రావు

వైభవంగా కంఠమహేశ్వరస్వామికి బోనాలు



మంగళహారతులతో కంఠమహేశ్వర స్వామి ఆలయానికి వెళ్తున్న గౌడ కులస్తులు

గీసుకొండ : గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య(కంఠమహేశ్వరస్వామి) మహోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. 5ఏళ్లకోసారి నిర్వహించే ఈ వేడుకలను గౌడ కుటుంబ సభ్యులు, బంధువులు ఘనంగా జరుపుకుంటారు. కాటమయ్య వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు సోమవారం గౌడ కులస్తులు జల బిందెలతో కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి, స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. నేడు స్వామి వారికి కల్యాణ తంతు జరుగుతుందని గౌడ జెట్టి పూజారి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పాగాకు భిక్షపతి, వీరగొని రాజ్‌కుమార్, గౌడ సంఘం ప్రతినిధులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

చెన్నారావుపేట : రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సొసైటీ చైర్మన్లు ముద్దసాని సత్యనారాయణరెడ్డి, మురహరి రవి అన్నారు. అమీనాబాద్ సొసైటీ పరిధిలో తిమ్మరాయినిపహాడ్, అమీనాబాద్, చెన్నారావుపేట సొసైటీ పరిధిలో పాపయ్యపేట, ఎల్లాయగూడెం, ఐకేపీ ఆధ్వర్యంలో పాపయ్యపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సర్పంచ్‌లు సిద్దన రమేష్, కొండవీటి పావనీ ప్రదీప్‌కుమార్, కొమ్మాలు, రాజేష్, సూర్యనారాయణ, ఏఈఓ, సిబ్బందితో పాటు తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేట, ముద్దునూరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ సంపత్‌కుమార్, నాచినపల్లి, దుగ్గొండి పీఏసీఎస్ చైర్మన్లు సుకినె రాజేశ్వర్‌రావు, బట్టు పైడి సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. రైతులు యాసంగిలో పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా కేంద్రాలలో విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్ , కొర్ర మదు, డైరెక్టర్లు కోమాండ్ల సూరయ్య, అజ్మీరా సాంబయ్య, నరహరి భాస్కర్, రాజుకుమార్, సునిత, సొసైటీ సిబ్బంది ములుక రాజయ్య, ఓంకార్, ఆరెల్లి భిక్షపతి పాల్గొన్నారు.

సంగెం సొసైటీ ఆధ్వర్యంలో..

సంగెం : మండలంలోని సంగెం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకుని రావాలన్నారు. దళారులను ఆశ్రయించి నష్టపోవద్దన్నారు. వర్షాలకు తడిసిన ధాన్యంను సైతం మద్దతు ధరకు కొనుగోలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి బాబు, కావటి వెంకటయ్య, సారంగపాణి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఏఓ యాకయ్య, సొసైటీ పాలకవర్గం రైతులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం..

నల్లబెల్లి : రైతులు పండించిన ధాన్యం చివరి గింజవరకూ కొనుగోలు చేస్తామని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ సునీతతో కలిసి సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లో దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెట్టుపల్లి మురళీధర్, నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, గొనేల పద్మ, ఏఓ పరమేశ్వర్, పీఏసీఎస్ సీఈఓ నాగెల్లి మొగిలి, రైతు సమన్వయ సమితి నల్లబెల్లి కోఆర్డినేటర్ పోతునూరి సుబాష్, పీఏసీఎస్ డైరెక్టర్ బత్తిని మహేష్, నాయకులు కొనుకటి వీరమల్లు, పాండవుల రాంబాబు, బూస సదయ్య తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న



సంగెం సొసైటీ ఆధ్వర్యంలో..



చెన్నారావుపేట: అమీనాబాద్‌లో..



దుగ్గొండి: తిమ్మంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



మాట్లాడుతున్న శంకరయ్య

నర్సంపేట : క్రిస్టియన్ మైనార్టీ నుంచి ఎమ్మెల్సీ పదవికి గోనె సాల్మన్‌రాజును నామినేటెడ్ చేయాలని సీఎం కేసీఆర్‌ను టీయూపీసీఏ డివిజన్ ఇన్‌చార్జ్ శంకరయ్య కోరారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ యునైటెడ్ పాస్టర్ క్రిస్టియన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా గోనె పాల్సన్ పని చేశాడని అన్నారు. సెక్రెటరీ కె.కుమార్, ట్రెజరర్ సీహెచ్.సంధ్యారాణి, ముఖ్య సలహాదారు ఎలీషారాజు, ఉపాధ్యక్షుడు విల్సన్, ఖానాపురం ఇన్‌చార్జ్ పాస్టర్ వై.మిల్టన్, ఆర్.ముత్తయి, నల్లబెల్లి ఇన్‌చార్జ్ సీహెచ్.సంధ్యారాణి, పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో వృషభ సంక్రమణ పూజలు

ఐనవోలు : సూర్యుడు వృషభ రాశిలోకి ప్రవేశించిన సందర్భంగా ఐనవోలు శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో వృషభ సంక్రమణ ప్రత్యేక పూజలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సోమవారం ఉదయం అర్చకులు స్వామి వారి నిత్య కైంకర్యాలు మొదట నిర్వహించారు. అనంతరం వృషభ సంక్రమణ పూజలతో పాటు రుద్రాభిషేకం, రుద్ర హోమం చేపట్టారు. గొల్ల కేతమ్మ, బలజ మేడలమ్మ సమేత శ్రీమల్లికార్జునస్వామి కల్యాణం శైవాగమోక్తంగా జరిపించారు. అలాగే ఒగ్గు పూజారులు గర్భాలయం ఎదుట మహా మండపంలో నజరు పట్నం వేసి ప్రత్యేక పూజలు చేసినట్లు ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. ఉప ప్రధాన అర్చకుడు రవీందర్, ముఖ్య అర్చకుడు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ దారు గట్టు పురుషోత్తమ శర్మ, ఆలయ అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.